## తెలంగాణ రైతులకు

## ఎన్నడు ఇచ్చేది 'రైతు భరోసా'..?

**- యాసంగి సీజన్ లో రైతుల ఎదురు చూపులు**



8

**మంచిర్యాల, 6, మార్చి**

**(ప్రజా జ్యోతి):**
యాసంగి సీజన్‌లో మట్నుదలైన పంటలు ప్రస్తుతం మంచి స్థితిలో ఉండటంతో రైతుల్లో కొంత ఊరట కనిపిస్తున్నప్పటికీ, తెలంగాణా ప్రభుత్వం ప్రకటించిన " రైతు భరోసా " ఎకరానికి 6 వేల నిధులు అందుతాయా లేదా అన్న సందేహం మాత్రం ఇంకా రైతుల్లో కొనసాగుటున్నది .

# ప్రజాజ్యోతి

# ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం,మార్చి7,2026 పేజీలు: 12

## ప్రజా పాలన --ప్రగతి ప్రణాళి క' 99 రోజుల కార్యచరణను సమర్ధవంతంగా అమలు చే యాలి



3

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృ ష్ణారావు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో మంత్రి జూపల్లి సమీక్ష**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 6,**

**(ప్రజా జ్యోతి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణను జిల్లాల్లో సమ ర్థవంతంగా అమలు చేయాల ని పర్యాటక, సాంస్కృతిక, ఎ క్సైజ్ శాఖ, ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారు లను ఆదేశించారు. ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ కార్యాల యంలో శుక్రవారం నిర్వహిం చిన సమీక్షా సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చే శారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు లకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయా లని, భూ సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మరమ్మతు లు ఏమైనా ఉంటే వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చే యాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించాలని ఆదేశిం చారు.ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ కార్యాల యంలో శు క్రవారం నిర్వహిం చిన సమీక్షా సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చే శారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు లకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయా లని, భూ సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మరమ్మతు లు ఏమైనా ఉంటే వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చే యాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించాలని ఆదేశిం చారు. వేసవి కాలంలో తాగు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

# పల్లె ముంగిటకే 'స్పెషలిస్ట్' వైద్యం!

### నేరడిగొండలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి

**నేరడిగొండ, మార్చి 6, (ప్రజా జ్యోతి)**
గ్రామీణ ప్రాంత ప్రజలకు నిపు ణులైన వైద్యులతో కూడిన మెరుగైన చికిత్సను వారి ఇం టి ముంగిటకే చేర్చడమే ప్రభు త్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సై జ్ శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. 'ప్ర జా పాలన - ప్రగతి ప్రణాళిక' లో



2

భాగంగా శుక్రవారం ఆది లాబాద్ జిల్లా నేరడిగొండ మం డల కేంద్రంలోని ప్రాథమిక ఆ రోగ్య కేంద్రం లో ఏర్పాటు చేసి న 'స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్' ను ఆయన ప్రారంభించారు.

## భానుడి భగభగలతో

# బెంబేలెత్తిపోతున్న ప్రజలు

**మంచిర్యాలరూరల్ మార్చి06(ప్రజాజ్యోతి)**
మంచిర్యాల నగరంలో మార్చి నెల ప్రారంభంలోనే ఎండలు తీవ్రరూపం దాల్చడంతో మంచిర్యాల జిల్లాలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.ఉదయం సమయం నుంచే ఎండ తీవ్రంగా ఉండటంతో ప్రజలు బయటకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు.ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో ఎండ తాకిడి మరింత ఎక్కువగా ఉండటంతో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి.



7

# పల్లె ముంగిటకే 'స్పెషలిస్ట్' వైద్యం!





















ఈ సందర్భంగా ఏర్పాటు చేసి న సభలో మంత్రి మాట్లాడు తూ గతంలో స్పెషలిస్ట్ వైద్యం కావాలంటే గ్రామీణులు పట్ట ణాలకు పరుగులు తీయాల్సి వచ్చేదని, ఆ ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం రి మ్స్ నుంచి ఆరుగురు నిపు ణులైన వైద్యులను నేరుగా పల్లెలకే పంపిస్తోందని పేర్కొ న్నారు. మధుమేహం, రక్తపో టు, థైరాయిడ్, క్యాన్సర్, గుం డె, కిడ్నీ సంబంధిత వ్యాధుల కు ఇక్కడ ప్రత్యేక పరీక్షలు ని ర్వహించి, ఉచితంగా మందు లు పంపిణీ చేస్తున్నట్లు తెలి పారు. అవసరమైన బాధితు లకు రిమ్స్‌లో మెరుగైన చికి త్స అందేలా ఏర్పాట్లు చేస్తా మని, ఇటువంటి శిబిరాలను ప్రతి నెలా అన్ని ప్రాథమిక ఆ రోగ్య కేంద్రాల్లో నిర్వహించి ప్ర జలపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని మంత్రి హామీ ఇ చ్చారు. వైద్య సేవల్లో ఎట్టి పరి స్థితుల్లోనూ నిర్లక్ష్యాన్ని సహిం చేది లేదని మంత్రి జూపల్లి హె చ్చరించారు. "ప్రతి విభాగం అ ధిపతి (ఎచ్ ఓ డి) ఉదయం రాగానే బయోమెట్రిక్ వేయ డంతో పాటు, వాట్సాప్ ద్వా రా తమ హాజరు రిపోర్ట్ చే యాలన్నారు. సమయపాలన పాటించని వారిపై కఠిన చర్య లు తప్పవు" అని స్పష్టం చేశా రు. అలాగే బోథ్, ఇంద్రవెల్లి ప్రాంతాల్లో త్వరలోనే డయాల సిస్ సెంటర్లను అందుబాటు లోకి తెస్తామని వెల్లడించారు. అనంతరం "ఆరోగ్యమే మహా భాగ్యం" అని పేర్కొంటూ ప్ర జలు జొన్న రొట్టెలు, పప్పు వంటి పోషకాహారం తీసుకో వాలని, నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు. ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ గర్భిణీలకు పౌష్టికా హారం అందించాలని, డయా లసిస్ సెంటర్ల ఏర్పాటును వే గవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. మండలాల వారీగా ముందస్తు ప్రణాళికతో ఈ క్యాంపులను నిర్వహిస్తున్నామని, ప్రతి రోగి ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేసి ఫాలోఅప్ చేస్తున్నామని వివరించారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే టీబి బాధితులకు కిట్లను అందజేశారు. కార్యక్రమానికి ముందు మంత్రికి కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక సర్పంచ్ ఏలేటి నీలిమ, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాథోడ్ నరేందర్, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక

**బోథ్, మార్చి 6 (ప్రజా జ్యోతి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యచరణలను సమర్థవంతంగా సమన్వయంతో విజయవంతం చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల అనుసారం శు క్రవారం బోథ్ మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోని రికార్డుల రూమ్ ను పరిశుభ్ర పరిచినట్లుగా ఎమ్మార్వో సుభాష్ చందర్ పేర్కొన్నారు. సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ఫైళ్ళ పరిష్కారం, పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్ట సారించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రజల సమస్యల పరిష్కారం, అన్నివేళలా అందుబాటులో ఉంటూ సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలను తీసుకొని ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, సునీత రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్, అంకుల మల్లేష్, ఎన్నికల డిటి, సూరజ్ రావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కంచరోని చెరువు భూముల ఆక్రమణలు తొలగించిన అధికారులు

**ఖానాపూర్ మార్చ్ 6 (ప్రజా జ్యోతి )**



జిల్లాలోని ఆక్రమిత భూములపై అధికారులు డేగ కన్ను వేశారు ప్రభుత్వ శిఖం, ఈనాం,లావుని పోరంబోకు ఎండోమెంట్ భూము లతోపాటు ప్రభుత్వ చెరువులు కుంటలు గఫర్ జోన్లో ఆక్రమించిన వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నారు నిర్మల్ జిల్లాలోని నిర్మల్ ఖానాపూర్ ముధోల్ నియోజకవర్గం లో పలు ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి అన్న నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు చేరింది శు క్రవారంనిర్మల్ పట్టణ మండలం కంచరోని చెరువు శిఖం భూముల ఆక్రమణలు అధికారులు తొలగించారు. చెరువు శిఖం భూముల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లాట్ లు ఏర్పాటు చేసి విక్రయించే ప్రయత్నం చేయగా, సమాచారం అందుకున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఆ ప్రదేశానికి సమిష్టిగా వెళ్లి ఆక్రమణలు తొలగించారు. అక్కడ వేసిన మొరం కుప్పలు తీసేసి యధావిధిగా చదును చేసి ప్రభుత్వ పరం చేసుకున్నారు

ప్రజా జ్యోతి

శనివారం,మార్చి7,2026

# ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక'
# 99 రోజుల కార్యచరణను సమర్థవంతంగా అమలు చే యాలి




















సీఎంఆర్ వ్యవహారంలో మి ల్లర్ల నుంచి ధాన్యం రికవరీ, కే సుల పురోగతి, వంటి అంశాల పై ఏప్రిల్ 30 నాటికి సమగ్ర నివేదిక అందించాలని ఆదే శించారు. అవుట్ సోర్సింగ్ ఉ ద్యోగుల జాబితాను ఆధార్, బ్యాంక్ ఖాతాలకు అనుసం ధించాలని, ఎలాంటి అవకత వకలకు తావు లేకుండా చర్య లు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలపై ఉక్కుపా దం మోపాలని, ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. పా ఠశాలలు, కళాశాలల్లో విద్యా ర్థుల సంఖ్య పెరిగేలా చూడా లని, విద్యార్థుల తల్లిదండ్రు లతో సమావేశాలు నిర్వహిం చాలని సూచించారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపి క, అమలుకు సాంకేతికతను వినియోగించుకోవాలని స్ప ష్టం చేశారు. ప్రజల నుంచి వ చ్చిన అర్జీలను 10-15 రోజు ల్లో పరిష్కరించాలని ఆదేశిం చారు. కొంతమంది అధికారు లు తమ పరిధిలో ఉన్న సమ స్యలను పరిష్కరించేందుకు ని రాసక్తతను ప్రదర్శిస్తున్నారని, వాటిని ఉన్నతాధికారులకు ని వేదిస్తున్నారని, దీంతో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆ యన అన్నారు. దీంతో బాధి తులకు సకాలంలో సాంత్వన లభించడం లేదన్నారు. ఇప్ప టికైనా అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాల ని సూచించారు. సంక్షేమ పథ కాలతో పాటు కుల, నివాస, ఇతర అర్జీలను సకాలంలో ఆ న్ లైన్ లో అందేలా చూడాల ని చెప్పారు. బాసర సరస్వతీ ఆలయంలో అన్ని సేవలను ఆన్ లైన్ లో అందుబాటులోకి తేవాలని తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటిలో సమస్యల పరి ష్కారానికి చర్యలు తీసుకో వా లని ఆదేశించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన లకు అనుగుణంగా, ప్రజా ప్ర భుత్వ లక్ష్యాల సాధనకు అధి కారులు నిబద్ధతతో పని చే యాలని సూచించారు. జిల్లా ల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాల అమలులో వేగం పెంచి ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వ రగా అందేలా చర్యలు తీసుకో వాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏ ర్పడిన తర్వాత గత రెండేళ్ల లో అమలు చేసిన సంక్షేమ ప థకాలు, అభివృద్ధి కార్యక్రమా ల ఫలాలు అర్హులైన లబ్ధిదా రులకు చేరేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. పారదర్శకత, జవాబు దారీత నంతో పని చేసి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెంచాలని అన్నారు.జిల్లాలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు, ప్ర భుత్వ కార్యాలయాల్లో పెం డింగ్ ఫైళ్ల వేగవంతమైన పరి ష్కారం, ప్రజలకు మెరుగైన ఆ రోగ్య సేవలు, రోడ్ల భద్రత, సు రక్షిత ప్రయాణానికి చర్యలు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా పర్యవేక్షణ, పిల్ల ల భద్రత, డ్రగ్స్ వ్యతిరేక అవ గాహన కార్యక్రమాలు, విద్య, యువత--క్రీడల అభివృద్ధి, మహిళల సాధికారత, పర్యా వరణ పరిరక్షణ వంటి అంశా లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశిం చారు.ఈ కార్యక్రమాలను గ్రామ, మండల, నియోజకవ ర్గ, జిల్లా స్థాయిలో సమన్వ యంతో అమలు చేసి ప్రజల కు ఫలితాలు కనిపించేలా ప ని చేయాలని సూచించారు. అనంతరం పార్లమెంట్ సభ్య లు గోడం నగేష్, శాసన సభ్య లు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు పటేల్ ఆ యా నియోజకవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు. అనంతరం ఇం దిరమ్మ ఇల్లు మంజూరైన ధ్రు వపత్రాలను మంత్రి లబ్ధిదారు లకు అందజేశారు. అలాగే ఆ ఖరి సఫర్ వాహనాన్ని జెండా ఊపి మంత్రి ప్రారంభించారు.ఈ సమీక్షా సమావేశంలో ము న్సిపల్ చైర్ పర్సన్ అనూష, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజె క్టు అధికారి యువరాజ్ మా ర్మాట్, ఎస్పీ అఖిల్ మహాజన్, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్, ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాదు, బోథ్, ఖానాపూర్ శాసన స భ్యులు పాయల శంకర్, అని ల్ జాదవ్, వెడ్మ బొజ్జు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, మున్సిపల్ చైర్ పర్సన్ బం డారి అనూష, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు. ఇతర అధికా రులతో పాటు వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యా ల జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు కూడా సమావేశంలో పాల్గొ న్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మర్చి 06,ప్రజా జ్యోతి**

సూర్యతేజ ఏజెన్సీ ద్వారా సారంగాపూర్ మండల్, శ్రీ మహా అడెల్లి పోచమ్మ దేవాలయం లో 4 స్లీపర్స్ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు సూర్యతేజ ఏజెన్సీ ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.నిర్మల్ జిల్లా వాసులై ఉండాలని తెలిపారు.ఆధార్ కార్డ్, 2 పాస్ ఫోటో సైజు ఫోటోలు, బ్యాంక్ అకౌంటు జిరాక్స్ ,నివాస ధృవీకరణ పత్రం తీసుకొని సూర్యతేజ ఏజెన్సీ ఇంటి నెంబర్ 7-1-47,పంజేష గల్లీ,నిర్మల్ ఆఫీసులో సమర్పించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకోసం 70757 50757, 7288876676 అనిల్ ను సంప్రదించాలని తెలిపారు. ఇట్టి ఉద్యోగ ప్రకటనలో సవరణలు లేదా రద్దు పరిచేందుకు సూర్యతేజ ఏజెన్సీ కి సంపూర్ణ అధికారం ఉంది అని తెలిపారు.

# నిధుల కోసం మంత్రి జూపల్లి కి విన్నపం



మున్సిపల్ చైర్ పర్సన్ బం డారి అనూష

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 6, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర టూ రిజం, ఎక్సైజ్ అండ్ ప్రోహిబి షన్, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ను ము న్సిపల్ చైర్మన్ బండారు అ నూష, ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశా రు. శుక్రవారం స్థానిక పెన్ గం గా వసతి గృహం వద్ద ఆయన కు మున్సిపల్ సమస్యల పై వి న్నవించారు. ఆదిలాబాద్ ము నిపల్ అభివృద్ధి కోసం 100 కోట్లను మంజూరు చెయ్యాల ని మంత్రి కి వినతి పత్రం అం దజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నా యకులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బట్టి సావర్గాం మహిళలు





కండువాలు కప్పి స్వాగతిం చిన కంది శ్రీనివాస రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 6, (ప్రజా జ్యోతి)

బట్టి సావర్గాం గ్రామపంచాయ తీని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శు క్రవారం ప ట్టణంలోని తన క్యాంపు కా ర్యాలయంలో బట్టి సావర్గాం గ్రామ సర్పంచ్ అడ్వకేట్ శ్రీని వాస్ రెడ్డి, గణపతి రెడ్డి, వెంక టరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరేందుకు తరలివచ్చిన బట్టి సావర్గాం, దుబ్బ గూడ మహి ళలకు పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. గ్రామ పార్టీ పెద్దల ఆధ్వర్యం లో బట్టి సావర్గాంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమత మవు తుందన్నారు. గ్రామ పంచా యతీలో ప్రభుత్వ సంక్షేమ ప థకాలు అందరికి అందేలా కృ షి చేయాలని సర్పంచ్ కు సూ చించారు. ఇంది రమ్మ ఇండ్లు అందరికి వచ్చేలా కృషి చేస్తా నన్నారు. నేడు సర్పంచ్ శ్రీని వాస్ రెడ్డి పుట్టిన రోజు సంద ర్భంగా కంది శ్రీనివాస రెడ్డి ఆ యనకు శుభా కాంక్షలు తెలి పారు. గ్రామాభివృద్ధికి పాటు పడాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో ఆదిలాబాద్ పట్ట ణ, మావల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లిని కలిసినకంది శ్రీనివాసరెడ్డి

పెన్ గంగా గెస్ట్ హౌజ్ వద్దశా లువాతో సత్కారం

పార్టీ స్థితిగతులపై చర్చ

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 6, (ప్రజా జ్యోతి)



ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర టూ రిజం, ఎక్సైజ్ అండ్ ప్రోహిబి షన్, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు ఆది లాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీ నివాస రెడ్డి ఘన స్వాగతం ప లికారు. శు క్రవారం పట్టణం లోని పెన్ గంగా అతిథి గృ హం వద్ద పార్టీ శ్రేణులతో కలి సి పుష్ప గుచ్ఛమందించి స్వా గతించారు. శాలువా కప్పి స త్కరించారు. నియోజకవర్గం లో పార్టీ స్థితి గతులపై చర్చిం చారు. ఈ కార్య క్రమంలో స్థా నిక కాంగ్రెస్ నాయకులు, కా ర్యకర్తలు తది తరులు పాల్గొ న్నారు.

# భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలి



విశ్వజన కళా మండలి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మాస్టార్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మర్చి 06,ప్రజా జ్యోతి



జై భీమ్ సేన, మానవ హక్కుల పరిరక్షణ సంఘం తెలుగు ఉమ్మడి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ప్రత్యేక సబ్జెక్టులుగా పాఠ్యాంశములలో చేర్చాలని డిమాండ్ తో దేశవ్యాప్తంగా 5 లక్షల కిలోమీటర్లు భారతదేశ రాజ్యాంగ పాఠ్యాంశ రథయాత్ర లో భాగంగా శుక్రవారం రోజు నిర్మల్ కు చేరుకున్నారు. భారత రాజ్యాంగ రథయాత్ర నాయకులకు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు మెమోరాండం సమర్పించడం జరిగింది. టీఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాస్టర్ జి మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల లో సబ్జెక్టులుగా చేర్చాలని అన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలలో రథయాత్ర ద్వారా ప్రయాణిస్తూ కోటి సంతకాల సేకరణ చేపడుతున్నామనీ అన్నారు. అనంతరము గోడ ప్రతులను కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు రాజ్యాంగం అంజన్న, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గట్టు అశోక్, జాతీయ కమిటీ సలహాదారులు మిడనల నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సలహాదారులు ఎర్ర అలెగ్జాండర్ ప్రభు, రాష్ట్ర కమిటీ మహిళా అధ్యక్షురాలు ఆవుల ఎస్తేరు రాణి, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఈ పురుషోత్తం లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఎంపీడీవో రాథోడ్ రాధ

లక్ష్మణ చాంద, మార్చ్ 6(ప్రజా జ్యోతి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో రాథోడ్ రాద అన్నారు. శుక్రవారం రోజున లక్ష్మణ చాంద గ్రామ పంచాయతీలో గ్రామ సభలో గ్రామ సర్పంచ్ ఓ స కవిత రాజు అధ్యక్షతన మాట్లాడారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి ప్లాస్టిక్ నిరోధించే కార్యక్రమాలు చేపడుతూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని, అలాగే ప్రతి మహిళ తడి చెత్త పొడి చెత్త వేరుచేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ కి అందజేయాలని సూచించారు. మందిరం వద్ద సామూహిక మరుగుదొడ్డి నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నసిరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ ఎమ్మెల్యే , నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పర్యటన

**ఖానాపూర్ మార్చ్ 6( ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ ఖానాపూర్ కడెం మండలంలోని పలు కార్యక్రమాల్లో శనివారం పాల్గొంటారని పిఆర్ఓ ఒక ప్రకటనలో తెలిపారు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి ఉదయం 10 గంటలకు కడెం మండలం కొండుకూరు గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి వివో భవన నిర్మాణానికి,మండల మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారుమధ్యాహ్నం 12 గంటలకు ఖానాపూర్ మండల కేంద్రంలోని ఏడిఏ కార్యాలయంలో లబ్ధిదారుల రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పనిముట్లు, పరికరాలు పంపిణీ చేస్తారు అనంతరంమధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు



ఖానాపూర్ మండలం ఇక్బాల్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని అధికారులు లు ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు

# పవిత్ర రంజాన్ మాసం ము స్లింలకు ప్రత్యేకం



**ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఉట్నూర్, మార్చి 6 (ప్రజా జ్యోతి)**

ఉట్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ జామ మజీద్ లో శుక్రవారం నిర్వహించిన ఇ ఫ్తార్ విందులో ఖానాపూర్ ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే ముస్లిం మత పెద్దల తో కలిసి ఇఫ్తార్ విందును ఆ రగిస్తూ, ఒకరికి ఒకరు ఖజు రాలను తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ పవిత్ర రంజాన్ మా సంలో మైనారిటీ సోదరులు ఉపవాస దీక్షలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో వారు చేస్తున్న ప్రార్ధన లు అందరికీ సుఖ సంతోషా లు అందించాలని ఆయన అ న్నారు. ఈ కార్యక్రమంలో స్థా నిక ముస్లిం లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన





**సారంగాపూర్, మర్చి 06,ప్రజా జ్యోతి**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రి లో శు క్రవారం నిర్వహించిన మెగా ఆరోగ్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల క్యాంపెయిన్‌లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు, సర్పంచ్ కూనేరు భూమన్న ఈ శిబిరాన్ని ప్రారంభించారు.ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆశిష్ రెడ్డి పర్యవేక్షణలో, ఆరు ప్రత్యేక విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు డా,, నిహారిక,డా,,స్వామి, డా,,రవీనా, డా,, అభిలాష్, డా,,అరవింద్, డా,, శశి ప్రీతం వైద్య సేవలు అందించారు.గర్భిణీలు, చిన్నపిల్లలు, కంటి, ఎముకలు, దంత సంబంధిత సమస్యలు, సాధారణ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులను అందజేశారు.బోదకాలు వ్యాధితో బాధపడుతున్న వారికీ ప్రత్యేక చికిత్స విధానంపై శిక్షణ ఇచ్చి, మందులు, చికిత్స కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ భోల్లోజీ నర్సయ్య,ఉప సర్పంచ్ అయిర కృష్ణ రెడ్డి, పి హెచ్ సి ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమోహన్ గౌడ్, శ్రీనివాస్, ప్రేమ్ సింగ్, ఉషారాణి, లెప్రసీ విభాగం అధికారులు రాజేశ్వర్, గంగన్న,కిషన్ రావు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సిబ్బంది,వార్డ్ సభ్యులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిగూడ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక



**ఆదిలాబాద్ టౌన్, మార్చి 06 ( ప్రజా జ్యోతి )**

ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం మేడిగూడ లో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శుక్రవారం మొదటి రోజున గ్రామ సర్పంచ్ కొడప ఆనంద్ రావ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలోపరిశుభ్రత, పరిసరల ను, ఎలా శు భ్రపరచాలో విద్యార్థుల కు అవగాహనా కల్పించి, పరిసల ను శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బి. యశ్వంత్, పంచాయతీ కార్యదర్శి సాగర్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్ర భుత్వ పాలన ప్రగతి ప్రణాళిక

**ఇచ్చోడ, మార్చి 6, (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చో డలో "ప్రభుత్వ పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ప్రారం భించారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడ ఆవర ణలో తెలంగాణ ప్రభుత్వం ప్ర వేశపెట్టిన ప్రభుత్వ పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా. ఆచ్చి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్ర మం 6 నుండి 15 వరకు 99 రోజుల కార్యాచరణలో భాగం గా కార్యక్రమం నిర్వ హించబ డింది. ప్రారంభానికి ముందు గా, కళాశాల ఆవరణను శు




భ్ర పరిచి విద్యార్థులు, సిబ్బంది కోసం అనుకూల వాతావర ణాన్ని సృష్టించారు. కార్యాచ రణ విజయవంతం చేయడా నికి, కళాశాల అధ్యాపకులచే వివిధ కమిటీలు ఏర్పాటు చే సి, ప్రతీ కమిటీకు ప్రత్యేక బా ధ్యతలను అప్పగించారు.ఈ కార్యక్రమం ద్వారా, విద్యార్థు లు, సిబ్బంది స్థానిక కమ్యూని టీకి ప్రభుత్వ పాలనలో భా గస్వామ్యాన్ని పెంపొందించ డం, ప్రజాస్వామ్య విలువల ను అవగాహన చేయడం ప్ర ధాన ఉద్దేశ్యంగా ఉందని డా. ఆచ్చి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ తే లిపారు.

# గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు



**- అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలులి**

**-ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత**

**-మండల కేంద్రంలో ప్రత్యేక మెడికల్ క్యాంపును ప్రారంభించిన మంత్రి**

**నేరడిగొండ మర్చి 06(ప్రజాజ్యోతి ):**

గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక మెడికల్ క్యాంపును స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్,కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ మెడికల్ క్యాంపు ద్వారా ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు,మందులు ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. ఆరోగ్య పరీక్షలు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో చెప్పలేనన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్,రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్,డిఎంహెచ్ఓ నరేందర్, హెచ్ ఈ ఓ పవర్ రవీందర్, స్థానిక సర్పంచ్ నీలిమ రవింధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి











**రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారా వు ఆదిలాబాద్‌లో 4.90 కోట్లతో నిర్మించిన సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల భవనం ప్రారంభం**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 6, (ప్రజా జ్యోతి)**

విద్యార్థులు క్రమశిక్షణతో కష్ట పడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాం స్కృతిక శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పి లుపునిచ్చారు. శు క్రవారం జి ల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షే మ శాఖ ఆధ్వర్యంలో 4.90 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశా ల భవనాన్ని ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏ ర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రా ధాన్యతనిస్తోందని, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన వి ద్యను అందించడమే లక్ష్యం గా గురుకులాలను బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభు త్వం కల్పించిన వసతులను విద్యార్థులు సద్వినియోగం చే సుకొని ఉన్నత స్థానాల్లో స్థిర పడాలని మంత్రి ఆకాంక్షించా రు. కోట్లాది రూపాయల వ్య యంతో నిర్మించిన భవన స ముదాయాన్ని, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉం చుకోవాలని సూచించారు. వి ద్యతో పాటు క్రీడలకు కూడా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తుందని, అందుకోసం ప్రత్యే కంగా 25 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు ఈ సం దర్భంగా మంత్రి హామీ ఇచ్చా రు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబా టులోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యా వికాసానికి సహకరిస్తున్న ప్ర భుత్వానికి ఆయన ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, ఎంపీ గో డెం నగేశ్, ఎమ్మెల్యేలు పాయ ల్ శంకర్, వెడ్మ బొజ్జు పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ అనూ ష, స్థానిక సంస్థల అదనపు క లెక్టర్ రాజేశ్వర్, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీ రావ్ పాటిల్, ఆర్డీఓ స్రవంతి, ప్రజా ప్రతినిధులు, వివిధ శా ఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు భరోసానిధులు వెంటనే విడుదల చేయాలి

**16 నుంచి రైతుల వద్ద నుంచి సంతకాల సేకరణ ఉద్యమం**

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 6, (ప్రజా జ్యోతి)**

అన్నదాతలకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం రైతు భరో సా నిధులను వెంటనే విడుద ల చేయాలని మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న డిమాండ్ చేశా రు. రైతు భరోసా నిధుల విడు దలకై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తి డి తీసుకురావడంలో భాగం గా ఈనెల 7వ తేదీ నుండి రై తుల సంతకాల సేకరణ అంకో లి గ్రామం నుండి చేపట్టనున్న ట్లు వెల్లడించారు. ఈ నేప థ్యంలో శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రేణులతో స న్నాహక సమావేశాన్ని ఏర్పా టు చేశారు. ప్రభుత్వ వైఫల్యా లను గ్రామాల్లో వివరిస్తూ సం తకాల సేకరణ చేపట్టాలని శ్రే ణులకు సూచించారు. ఆది లాబాద్ రూరల్ మండలం నుండి సంతకాల సేకరణ ప్రా రంభమవుతుందని వెల్లడిం చారు. ఈ సందర్భం గా మా జీ మంత్రి జోగురామన్న మా ట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం రైతు భరోసా నిధు లు విడుదల చేయాలన్న డి మాండ్ తో సంతకాల సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ నియోజకవర్గం లోనే దాదాపు అరవై వేలకు పైగా రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, వాతావరణ పరిస్థితులకు తో డు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణం గా తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. పెట్టుబడి సహాయం అందకపోవడంతో అధిక వడ్డీలకు డబ్బులు తె స్తూ నష్టపోతున్నారని పేర్కొ న్నారు. ఈ విషయమై చేపడు తున్న సంతకాల సేకరణకు రై తులు సహకరించాలని కోరా రు. రైతులకు భరోసాగా బి ఆర్ ఎస్ పార్టీ చేపట్టే సంత కాల సేకరణలో రైతులకు అం డగా నిలుస్తామన్నారు. మరో సారి రైతు ఉద్యమాన్ని చేపట్టి రైతుల పక్షాన పోరాడుతామ ని హెచ్చరించారు. రైతుబంధు పై సంతకాల సేకరణను విజ యవంతం చేయాలని కోరా రు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రౌత్ మనో హర్, ఇజ్జగిరి నారాయణ, మె ట్టు ప్రహ్లాద్, కుమ్ర రాజు, లిం గారెడ్డి, దాసరి రమేష్,బట్టు స తీష్,సెవ్వ జగదీష్, గంద్రత్ రమేష్, సతీష్ పవర్, విప్పిన్, భోజన్న,తదితరులు పాల్గొ న్నారు.



# గజదొంగ "చౌహాన్ రవి" పై పీడీ యాక్ట్ నమోదు



**ఉత్తర తెలంగాణ అంతట జి ల్లా ల్లో 26 దొంగతనాల కేసు లు**
**ఇచ్చోడ లో కేసు ఆదిలాబాద్ జైల్లో ఉన్న నిందితుడు**
**దొంగతనాలలో ఆరితేరి, గ్యాం గుల ద్వారా దొంగతనాలు చే పించిన చౌహాన్ రవి**
**ఉత్తర్వులను జారీ చేసిన జి ల్లా కలెక్టర్**
**చర్లపల్లి జైలుకు తరలించిన మావల పోలీస్ సిబ్బంది**
**నిందితులపై జిల్లా పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు**
**అలవాటుగా ఇళ్ళ దొంగతనా లకు పాల్పడుతున్న నిందితు డిపై పీడీ యాక్ట్ అమలు**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 6, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా మావల ప్రాంతానికి చెందిన అలవాటు గా గృహ చోరీలకు పాల్పడు తున్న చౌహాన్ రవి (34) పై తెలంగాణ ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) చట్టం కింద జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా ఉత్తర్వులు జారీ చేసినట్లు మావల సీఐ కర్రె స్వామి తెలిపారు. మావల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆ ధ్వర్యంలో ఆ ఉత్తర్వులు అ మలు చేశారు. నిందితుడు చౌహాన్ రవి ు/శీ బబన్ ని వాసం కెఆర్కే కాలనీ, మావ ల ఇతను అలవాటుగా దొంగ తనాలకు పాల్పడే వ్యక్తిగా గు ర్తింపు పొందినట్లు తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, మహబూబాబాద్, నిర్మల్ జిల్లాలతో పాటు వరం గల్, రామగుండం, రాచకొండ కమిషనరేట్ పరిధిలో కూడా అనేక కేసుల్లో పాల్గొన్నట్లు వి చారణలో వెల్లడైంది. 2023 నుండి 2025 మధ్య కాలంలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇళ్ల చోరీలు, దుకాణాల దొంగ తనాలు కలిపి మొత్తం 18 కే సుల్లో నిందితుడు పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. బెయి ల్ పై విడుదలైన తరువాత 2025 మే నుండి జూలై మధ్య కేవలం 9 వారాల్లోనే ఆదిలా బాద్ జిల్లాలో మరో 8 ఇళ్ల దొం గతనాలకు పాల్పడినట్లు వెల్ల డైంది. మావల, జైనాథ్, ఇ చ్చోడ, ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళా లు పగులగొట్టి ఇళ్లలో చోరీలు చేయడం, దుకాణాల షట్టర్లు ఎత్తి నగదు అపహరించడం వంటి ఘటనల్లో బంగారు ఆ భరణాలు, వెండి వస్తువులు, నగదు కలిపి లక్షల రూపాయ ల ఆస్తి అపహరించి నట్లు తె లిపారు.ఇళ్లలో ఎవరూ లేని సమయాలను గమనించి, పూ జలు, వేడుకలు లేదా ఇతర కార్యక్రమాలకు వెళ్లిన కుటుం బాలను లక్ష్యంగా చేసుకొని ఇ నుప రాడ్లతో తాళాలు పగుల గొట్టి చోరీలు చేసినట్లు విచార ణలో బయటపడింది. నింది తుడు ఆర్య హన్మంత్ దేవకర్, మార్కూలే అనిల్ తదితరు లతో కలిసి గ్యాంగ్‌గా పనిచేసి నట్లు తెలిపారు. ఇంతకు ముందు అనేకసార్లు అరెస్టై జైలుకు వెళ్లినా, బెయిల్‌పై వి డుదలైన వెంటనే మళ్లీ చోరీ లకు పాల్పడుతున్న నేపథ్యం లో ప్రజల భద్రతకు భంగం కలి గిస్తున్నాడని జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ భావించి పీడీ యాక్ట్ కు సిఫార్సు చేసి, ని ర్బంధం విధించినట్లు తెలిపా రు.నిందితుడు చౌహాన్ రవి ని ఆదిలాబాద్ జిల్లా జైలు నుం డి హైదరాబాద్ చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించినట్లు తెలిపారు.

# భానుడి భగభగలతో బెంబేలెత్తిపోతున్న ప్రజలు

ఈపరిస్థితుల్లో మంచిర్యాల పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై కూడా ప్రభావం కనిపిస్తోంది. వేసవి కాలం మొదలైన కొద్దిరోజుల్లోనే జిల్లాలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి.ఉదయం 9 గంటల తర్వాత బయటకు వెళ్లాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది.మధ్యాహ్నం 1 ఒంటిగంట సమయంలో రహదారులపై వాహనాల రాకపోకలు కూడా తగ్గిపోతున్నాయి. పని నిమిత్తం బయటకు వెళ్లాల్సిన కార్మికులు, వ్యాపారులు,ఉద్యోగులు ఎండ తాకిడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా కూలి పనులు చేసే కార్మికులు,ఆటో డ్రైవర్లు,నిర్మాణరంగం కార్మికులు వంటి వారు ఎండ వేడిని తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారు.ఈ ఎండ తీవ్రత కారణంగా ప్రజల ఆరోగ్య పరిస్థితిపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోంది. ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు,గర్భిణీ స్త్రీలు ఎక్కువగా ఎండ తాకిడికి గురయ్యే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. తలనొప్పి, అలసట, వాంతులు, శరీరంలో నీరసం, డీహైడ్రేషన్ వంటి సమస్యలతో పలువురు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు. కొంతమందిలో హీట్ స్ట్రోక్ లక్షణాలు కూడా కనిపిస్తున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.వేసవి కాలంలో శరీరానికి తగినంత నీరు అందకపోతే డీహైడ్రేషన్ సమస్యలు ఎక్కువగా వస్తాయని వైద్యులు



చెబుతున్నారు. అందువల్ల రోజంతా ఎక్కువగా నీరు తాగడం చాలా అవసరం.అలాగే కొబ్బరి నీరు,మజ్జిగ, నిమ్మరసం, పండ్ల రసాలు వంటి ద్రవపదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే తలపై టోపీ లేదా గుడ్డ కప్పుకోవడం మంచిదని చెబుతున్నారు. అలాగే పలుచని బట్టలు ధరించడం ద్వారా కొంతవరకు వేడి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు.మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు అవసరం లేకుండా బయట తిరగకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.ఈ సమయంలో ఎండ తాకిడి అత్యధికంగా ఉండటంతో హీట్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలను ఈ సమయంలో బయటకు తీసుకువెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచిస్తున్నారు.మరోవైపు ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మంచిర్యాల పట్టణంలో ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.తలపై గుడ్డలు కప్పుకుని బయటకు వెళ్లడం,నీడ ఉన్న ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవడం, తరచుగా నీరు తాగడం వంటి చర్యలు తీసుకుంటున్నారు.పండ్ల జ్యూస్,కొబ్బరి నీరు, మజ్జిగ వంటి వాటికి డిమాండ్ పెరిగింది. పండ్ల దుకాణాలు,జ్యూస్ సెంటర్ల వద్ద కూడా రద్దీ కనిపిస్తోంది.గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది.రైతులు ఉదయం తొందరగా పొలాలకు వెళ్లి మధ్యాహ్నం ఎండ పెరగకముందే పనులు ముగించేందుకు ప్రయత్నిస్తున్నారు. పశు వులకు కూడా తగినంత నీరు అందేలా రైతులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఇదిలా ఉండగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ముఖ్యంగా పట్టణంలో ప్రజలకు చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా వాటర్ ట్యాంకులు, వాటర్ కూలర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అలాగే గ్రామాల్లో కూడా తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని ప్రజలు సూచిస్తున్నారు.మొత్తానికి భానుడి భగభగలతో మంచిర్యాల జిల్లాలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అయితే సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎండ ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.వేసవి కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే తగినంత నీరు తాగడం, పోషకాహారం తీసుకోవడం,అవసరం లేకుండా ఎండలో తిరగకపోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు.

# హెల్మెట్ ధరించండి... ప్రాణాలను కాపాడుకోండి

**సర్పంచ్ టేకం గంగారం ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కార్యక్రమం**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 6 ప్రజా జ్యోతి**

అంకుసాపూర్ గ్రామపంచాయతీలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ టేకం గంగారం ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సహకారంతో జరిగింది.ప్రజలు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ (ఎలిమెంట్) ధరించాలని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల అనేక ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరుగుతున్నదని అధికారులు తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ భద్రత కోసం హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కొమరయ్య, పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. దుర్గం రాజేశ్వర్, పొదిరే నారాయణ, సురేష్, భావునే నాందేవ్ తదితరులు హాజరయ్యారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది.పోలీస్ అధికారులు పేర్కొన్నారు





# బైక్ అదుపు తప్పి కానిస్టేబుల్ కు గాయాలు.

**జన్నారం,మార్చ్6(ప్రజాజ్యోతి)**

జన్నారం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎం శ్రీనివాస్ డ్యూటీలో భాగంగా ద్విచక్ర వాహనంపై పెట్రోలింగ్ కు వెళ్తున్న సమయంలో మండలంలోని బొమ్మన వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి ఇది గమనించిన స్థానికులు 108 కు సమాచారం అందించగా, హుటా హుటిగా అక్కడికి వెళ్లి గాయపడ్డ కానిస్టేబుల్ శ్రీనివాస్ కి ప్రథమ చికిత్స అందించి



మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది ఈఎంటి రమేష్, పైలట్ గంగాధర్ తెలిపారు.

# సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే...

**మంచిర్యాల, 6, మార్చి ( ప్రజా జ్యోతి ):**



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం అల్లు భట్టి విక్రమార్క నివాసంలో జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, అలాగే తనయుడు కొక్కిరాల చరణ్ రావ్ లు పాల్గొన్నారు. ఈ సత్యనారాయణ వ్రతం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు నాయకులు కూడా పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులకు ఎన్నడు ఇచ్చేది 'రైతు భరోసా'..?

సంక్రాంతి లోపు ఈ రైతు భరోసా పైసలు పడుతాయని, అలాగే మున్సిపల్ ఎన్నికల తర్వాత తమ బ్యాంకు ఖాతాల్లో పడతాయని లీకులు రావడం తో రైతులు సంబరపడి ఇంకా ఎదురు చస్తూనే ఉన్నారు .కాని నేటి వరకు సి ఎం రేవంతరెడ్డి రైతులపై ఇంతవరకు కనికరం చూపలేదు . పంటలు పండుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థిక భరోసా అత్యవసరం అవుతుండగా, నిధుల విడుదలపై స్పష్టత లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. మంచిర్యాల జిల్లాలో యాసంగి సీజన్‌లో భారీ ఎత్తున పంటలు సాగు చేయబడగా, ముఖ్యంగా వరి పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. వర్షాలు, నీటి లభ్యత అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం పంటలు పచ్చగా కళకళలాడుతున్నాయి. అయితే సాగు ఖర్చులు పెరగడం, ఎరువులు, విత్తనాల ధరలు అధికం కావడం రైతులపై అదనపు భారం మోపుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా నిధులు వారి బ్యాంకు ఖాలలో త్వరగా వేయగాలిగితీ రైతులకు కొంత ఆర్థిక ఉపశమనం కలిగించే అంశం . అయితే ఇప్పటి వరకు నిధుల విడుదలపై స్పష్టత రాకపోవడంతో రైతులు ఎదురు చూపులు చూస్తున్నారు. పంటల పెంపకం కోసం అప్పులు తీసుకున్న రైతులు భరోసా నిధులు త్వరగా అందించాలని కోరుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం జిల్లాలో యాసంగి పంటలు మంచి స్థితిలో ఉన్నాయని, రైతులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సాగు కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధుల విడుదలపై అధికారిక ప్రకటన వచ్చిన వెంటనే రైతులకు అందజేస్తామని చెబుతున్నారు.

## గత ఏడాది యాసంగి సీజన్‌కు జనవరి 26 న రైతుభరోసా........

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా కింద 6 వేల వంతున పెట్టుబడి సాయం అందిస్తున్నది. గత ఏడాది యాసంగి సీజన్‌కు జనవరి 26 న రైతుభరోసా పథకాన్ని ప్రారంభించి చెల్లించింది . పంట పెట్టుబడి సాయం, బ్యాంకు రుణాలు అందడంతో పాటు ఇతర అవసరమైన సహాయాలను ప్రభుత్వం అందిస్తోంది. ఎరువులు, విత్తనాలు, కూలీలు, భూమి పరిగణనలో రైతులకు అవసరమైన సాయం అందించే చర్యలు చేపడుతున్నారు. సాగులో ఉన్న భూములకు రెతుభరోసా అందిస్తామని, డిజిటల్ క్రాప్ సర్వే ఆధారంగా పెట్టుబడి సాయం విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే ఈ తవ్వర యాసంగి సీజన్ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆ రోజు బ్యాంకులకు సెలవు కావడంతో 27 నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ము జమ చేసింది. అర్హులైన రైతులందరికీ ఒకేసారి కాకుండా మండలాలనికి ఒక గ్రామం చొప్పున అధికారుల ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతుల ఖాతాల్లో మాత్రమే ప్రభుత్వం పెట్టుబడి సాయంగా సొమ్మును జమ చేసింది. ఎకరం, రెండెకరాలు ఇలా పెంచుతూ 15 రోజుల్లోపు అన్ని ఎకరాల భూమి ఉన్న రైతులకు నగదు అందించింది.




మంచిర్యాల జిల్లాల్లో గత యాసంగి సీజన్‌లో 1 లక్ష 15,వేల 868 మంది రైతులకు 91 కోట్ల 10 లక్షల 39 వేల 713 ను రైతు ల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. గత ఖరీఫ్ సీజన్‌కు 1 లక్ష 52 వెల 162 మంది రైతులకు 198 కోట్ల 13 లక్షల 77 వేల 389 అందజేశారు. ఈ యాసంగి సీజన్లో మార్చి,2026 నెల వచ్చి ఒక వారం గడిచినా కూడా ఇంతవరకు రైతుభరోసా విడుదల చేయలేదు

## " రైతు భరోసా" పై ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ విస్తృత ప్రచారం .....

కాగ ఈ " రైతు భరోసా" చెల్లింపు పై ప్రతిపక్ష పార్టీ గా బిఆర్ఎస్ నాయకుల ప్రచారం హోరెత్తి పోతున్నాది . కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని , ఈ పథకానికి మంగళం పాదనున్న దని తదితర అంశాలతో ప్రచరం చేస్తున్నాది .అంతే కాదు రైతుకు కట్టుబడి సాయం అందించాలని ప్రపంచంలోనే ఏ ప్రభుత్వం ఆలోచన చేయలేదని ఇవ్వలేదని అలాంటిది రైతుబంధు పథకం తెచ్చి రైతన్నకు పెట్టుబడి సాయాన్ని అందించింది రైతు రాజ్యం తెచ్చిన రైతుబిడ్డ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని వీఆర్ఎస్ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీని రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకు విమర్శలు గుప్పిస్తోంది. మరో ప్రతిపక్ష పార్టీ బిజెపి కూడా ఈ విషయం లో విమర్శలు చేస్తున్నా బిఆర్ఎస్ నాయకుల ప్రచారం లాగా విరుచుకు పడటం లేదు.

## ప్రభుత్వ నుంచి ఆదేశాలు రాలేదు.. ...

## సురేఖ ,మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి.. ................

కాగా ఈ రైతు భరోసా అంశంపై జిల్లా వ్యవసాయ ఇన్చార్జి అధికారి సురేఖను వివరణ కోరగా, మంచిర్యాల జిల్లాలో రైతుల వివరాలు సాగు వివరాలు ప్రభుత్వానికి అందజేసినట్లు వివరించారు. ఈ యాసంగి సీజన్ లో రైతు భరోసా పైకం చెల్లింపు పై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని, ప్రభుత్వ నగదు విడుదల చేస్తే రైతుల బ్యాంకు ఖాతాలో నేరుగా వారికి రావలసిన పైసలను జమ చేస్తామని వివరించారు.

# నారాయణ హై స్కూల్లో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**మంచిర్యాల, 6 మార్చి (ప్రజా జ్యోతి):**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లో ఉన్న నారాయణ హై స్కూల్ లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్.ఎల్.సి) కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకటరమణ రెడ్డి, ఏజీఎం చైతన్య రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ స్రవంతి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి పాల్గొని, తమ విద్యా ప్రగతి మరియు ప్రతిభను వివరిస్తూ ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు.అలాగే ఈ కార్యక్రమంలో ఈ-కిడ్స్ ఆర్ అండ్ డి సంగీత, ఈ-కిడ్స్ కోఆర్డినేటర్ రవళిప్రియ పాల్గొని కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా జోనల్ అనాలిస్ట్ రాజేందర్ కుమ్మరి, ఈ-కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ స్రవంతి, అకాడమిక్ డీన్ వెంకటస్వామి, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు



# చెన్నూరు మున్సిపాలిటీలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ప్రారంభం






**మంచిర్యాల, 6, మార్చి ( ప్రజా జ్యోతి):**

మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని మహంకాళి వార్డులో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన మంత్రిని , అలాగే మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను చెన్నూరు మున్సిపాలిటీ 3వ వార్డ్ కౌన్సిలర్ అంబటి శంకర్ శాలువాతో సన్మానించారు.అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కలిసి చెన్నూరు మున్సిపాలిటీలోని 10వ వార్డులో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ప్రజాపాలన ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై



విజయవంతం చేయాలని మున్సిపల్ అధికారులు ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వార్డుల్లో పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మున్సిపల్ అధికారులు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపల్ చైర్మన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్మన్ నాయకపు వినయ్, వార్డ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు.



**మందమర్రి, మార్చి 06 (ప్రజాజ్యోతి):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి ఏరియాలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఉత్సాహవంతమైన ఆటల పోటీలు నిర్వహించారు.శుక్రవారం స్థానిక సి.ఇ.ఆర్ క్లబ్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక కుటుంబాల మహిళలు, మహిళా ఉద్యోగులు సహా సుమారు 200 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ఆటల పోటీలను ప్రారంభించారు.బాంబ్ ఇన్ బ్లాస్ట్, త్రో బాల్, గ్రూప్ డాన్స్, స్కిట్ వంటి ఆకర్షణీయమైన ఈవెంట్‌లలో పాల్గొన్న మహిళలు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు.గెలుపొందిన మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున (మార్చి 8) బహుమతుల ప్రదానోత్సవం నిర్వహిస్తామని శ్రీవాణి రాధాకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా కమ్యూనికేషన్ సెల్, సేవా సమితి సమన్వయ అధికారి ఆర్. సత్యనారాయణ (సీనియర్ పిఓ), మహిళా ఉద్యోగులు, చుట్టుపక్కల ప్రాంతాల మహిళలు, సేవా సమితి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సింగరేణి సెక్యూరిటీ గార్డుల ధర్నా - 213 మంది విధుల కోసం డిమాండ్...

**మందమర్రి, మార్చి 06 (ప్రజాజ్యోతి):**

సింగరేణి కంపెనీలో కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డుల భవిష్యత్తుపై ఆందోళనతో 213 మంది ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది శుక్రవారం జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.పదేళ్లుగా మందమర్రి ఏరియాలో భద్రతా విధులు నిర్వహిస్తున్న ఈ గార్డులు, పాత కాంట్రాక్ట్ ముగిసిన తర్వాత డ్యూటీలు నిలిపివేయబడ్డాయని, కొత్త టెండర్ అమలు కాకపోవడంతో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడ్డారని తెలిపారు. దీంతో వారి కుటుంబాలు పోషణ కష్టతరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత టెండర్‌లో పోస్టుల సంఖ్య తగ్గుతుందనే భయాల మధ్య, పాత టెండర్‌లోని 126 పోస్టులను కొనసాగించాలని, కొత్త టెండర్ను తక్షణమే అమలు చేసి తమను విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. పోస్టుల తగ్గింపు జరిగితే 213 మంది జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుందని హెచ్చరించారు.మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణపూర్ ఏరియాల నుంచి వచ్చిన సెక్యూరిటీ గార్డులు ఈ నిరసనలో పాల్గొన్నారు.సింగరేణి యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా కార్యాలయ పరిసరాల శుభ్రత



**పెండింగ్ ఫైళ్ల పరిష్కారానికి చర్యలు**

**అంకుసాపూర్ పంచాయతీలో పరిశుభ్రత, ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

**ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా శుభ్రత కార్యక్రమం**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 6 ప్రజా జ్యోతి**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం అంకుసాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.నేడు ఉదయం 9 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచారు. కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.అదేవిధంగా కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రజలకు సంబంధించిన సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని

# సమర్ధవంతంగా అమలు చేయాలి



- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు







**మంచిర్యాల, మార్చి 6 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ఆదిలాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గొడం నగేష్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పి అఖిల్ మహాజన్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు తదితరులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అటవీ శాఖ అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులతో కార్యక్రమం అమలుపై శుక్రవారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల కార్యచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిల్లో కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశలవారీగా అమలు చేయాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ మినహా 15 రోజుల కంటే ఎక్కువగా ఎటువంటి ఫైల్ పెండింగ్ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి కలెక్టరేట్, రెవెన్యూ, తహసీల్దార్ కార్యాలయాల్లో ఫైల్ క్లియరెన్స్‌కు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని, భూభారతి పెండింగ్ దరఖాస్తులపై నివేదిక రూపొందించాలని సూచించారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణాల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన సమాచారం సమర్పించాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ల ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల అసెస్‌మెంట్ పూర్తి చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, నీటి పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కలెక్టర్లు విద్య, ఆరోగ్య రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఉన్న సీఎంఆర్ డెలివరీ బకాయిలను ఏప్రిల్ 30 నాటికి పూర్తి చేయాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శు లు, గ్రామ పాలన అధికారులకు జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించి మార్గదర్శకాలు ఇవ్వాలని సూచించారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యా చరణకు సంబంధించి శాఖల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. నేటి నుండి పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభించామని, ఈ--ఆఫీస్ ద్వారా పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ చేపడుతున్నామని పేర్కొన్నారు. భూభారతి దరఖాస్తులు అధికంగా వస్తున్న నేపథ్యంలో వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో వివిధ స్థాయిలలో నిర్మాణంలో ఉన్న భవనాలను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేస్తున్నామని తెలిపారు. త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, అమృత్ పథకం పనులు వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను దశలవారీగా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలఅధికారులతో సమావేశం నిర్వహించి ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికపై దిశానిర్దేశం చేశామని, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీపీ భాస్కర్, జిల్లా అటవీశాఖ అధికారి శివ్ ఆశీష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ఆసిఫాబాద్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి

**విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శితో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు భేటీ**



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 6 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే ఐఏఎస్‌ను ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన పబ్లిక్ స్కూల్స్‌ను ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు కేటాయించాలని కోరారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉండటంతో విద్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

## ఉచిత దంత వైద్య శిబిరం




**జైపూర్, మార్చి 6:ప్రజా జ్యోతి**

జైపూర్ మండలంలోని రామారావుపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ పులి రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ సహకారంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ శిబిరం కొనసాగించారు. శిబిరంలో గ్రామానికి చెందిన చిన్నారులు, పెద్దలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని దంత పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు దంతాల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ అవసరమైన వారికి ఉచితంగా చెకప్ చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నామాల నాగరాజు, శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ సిబ్బంది, వార్డు సభ్యుడు పృథ్వీరాజ్, నాయకులు నర్సయ్య, రవీందర్, అరుణ్, సత్తయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.